

# మనం

చిత్తూరు | తిరుపతి

బుధవారం 4 ఫిబ్రవరి 2026

6 పేజీలు




## అక్షర ఆంధ్ర కార్యక్రమం

# విజయవంతంగా అమలు చేయాలి

- యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను (యుఎఫ్ యస్ )ఖచ్చితంగా, పారదర్శకంగా నిర్వహించాలి
- పి3 విధానాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవం తంగా అమలు చేయాలి
- జిల్లా కలెక్టర్ డా, ఎస్. వెంకటేశ్వర్



తిరుపతి, ఫిబ్రవరి 03 మనం న్యూస్: తిరుపతి, ఫిబ్రవరి 03 మనం న్యూస్: అక్షర ఆంధ్ర, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను (యుఎఫ్ యస్ ), పి 3, తదితర అంశాలపై పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు.మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని మిని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా, మునిసిపల్ కమీషనర్లు, రెవెన్యూ డివిజన్, మండల, తదితర అధికారులతో వర్చువల్ గా అక్షర ఆంధ్ర, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను (యుఎఫ్ యస్), పి 3, తదితర అంశాలపై జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు తో కలిసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ సమీక్ష నిర్వహించారు.ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "అక్షర ఆంధ్ర" అక్షరాస్యత కార్యక్రమాన్ని జిల్లాలో సమర్ధవంతంగా అమలు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.అక్షరాస్యత లేని ప్రతి వ్యక్తిని గుర్తించి, వారికి చదువు–వ్రాయడం నేర్పే బాధ్యతను క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. గ్రామ, మండల స్థాయిలోలబ్ధిదారుల ఖచ్చితమైన గుర్తింపు,తరగతుల నిరంతర నిర్వహణ,అభ్యాస పురోగతిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు."అక్షర ఆంధ్ర" ద్వారా ప్రతి పౌరుడికి చదువు హక్కు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఈ కార్యక్రమాన్ని సామూహిక బాధ్యతగా భావించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే (యుఎఫ్ యస్) ను జిల్లాలో పూర్తి ఖచ్చితత్వంతో, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలు సక్రమంగా నమోదు కావడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరుతాయని తెలిపారు.యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే సందర్భంగాకుటుంబ సభ్యుల వివరాలు, ఆదాయ సమాచారం, సామాజిక–ఆర్థిక స్థితిగతులు పూర్తిగా పరిశీలించి నమోదు చేయాలి,డూప్లికేట్ ఎంట్రీలు, తప్పు సమాచారం నమోదు కాకుండా క్రాస్ వెరిఫికేషన్ తప్పనిసరిగా చేయాలి,ప్రజలకు సర్వే ఉద్దేశ్యం, ప్రయోజనాలపై స్పష్టమైన అవగాహన కల్పించాలి అని సూచించారు.సర్వే ప్రక్రియలో నిర్లక్ష్యం, తప్పుడు నమోదు జరిగితే సంబంధిత సిబ్బంది, అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ప్రభుత్వ విధానాలకు పునాది లాంటిదని, దీన్ని అత్యంత బాధ్యతగా చేపట్టాలని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి3 (పబ్లిక్ ప్రవేట్ పీపుల్ పాట్నర్ షిప్) విధానాన్ని జిల్లాలో ప్రజల భాగస్వామ్యంతో మరింత బలంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థలు, ప్రజలు కలిసి అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములయ్యేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు.P3 అమలులో గ్రామ, మండల స్థాయిలో ప్రజల చురుకైన భాగస్వామ్యం ఉండాలి,స్థానిక అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలి,పారదర్శకత, బాధ్యతతో పనులు నిర్వహించాలి అని తెలిపారు.పి3 ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా ముందుకు సాగుతాయని, ప్రజల నమ్మకం పెరుగుతుందని పేర్కొంటూ, అందరూ ఆర్డీఓలు, తహసీల్దార్లు ఈ విధానాన్ని ప్రాధాన్యతగా తీసుకొని అమలు చేయాలని జిల్లా కలెకర్ తెలిపారు.ఈ సమావేశంలో డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ రోస్మాండ్, డి డి ఓ నారాయణ రెడ్డి, డి ఎం అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, డి ఆర్ డి ఏ పి డి శోభన్ బాబు, ఇరిగేషన్ డి ఈ రాధాకృష్ణ, జి ఎస్ డబ్ల్యూ ఎస్ జగదీష్, డిప్యూటీ రవాణా కమీషనర్ మురళి మోహన్, జిల్లా వ్యవసాయ శాఖ జె డి ప్రసాద రావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బ్రహ్మోత్సవాలకు ఏపీ మంత్రులు, ఎమ్మెల్యే లను ఆహ్వానించిన బొజ్జల.

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 03,మనం న్యూస్. శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల 2026 జరగనున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మంత్రులు, శాసనసభ్యులకు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆహ్వాన పత్రికలు అందించి ఆహ్వానించారు. మంగళవారం ఆయన మంత్రులకు, ఎమ్మెల్యే లకు బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా కోరారు.



## పరిచయ కార్యక్రమంలో నాయకులకు గజమాలతో సన్మానం

తిరుపతి ఫిబ్రవరి 2 మనం న్యూస్ : తిరుపతి పార్లమెంటు అధ్యక్షురాలు పనబాక లక్ష్మి,, తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి మున్నూరు సుగుణమ్మ , రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ లను ఒకటవ క్లస్టర్ ఇంచార్జి కృష్ణ యాదవ్, ప్రధాన కార్యదర్శిలు, బుద్ధ ఇన్చార్జి నాయకులు ప్రధాన కార్యదర్శులు దృశ్యాలువాలు కప్పి పుష్పగుచ్చాను అందించి గజమాలతో ఘనంగా సన్మానించారు . మంగళవారం రామానాయుడు గార్డెన్ నందు జరిగిన తిరుపతి నియోజకవర్గం లోని వార్డు నాయకులు క్లస్టర్లు ఇన్చార్జీలు అధ్యక్షులు పరిచయ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం , 1వ వార్డు బూత్ ఇన్చార్జి కొండా రామారావు , వార్డులలోని నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## శ్రీ అష్టోత్తర శత (108) చుక్కల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# తిరుమలకు 12వ దివ్యాంగ జన దివ్య దర్శన యాత్ర





తిరుమల, ఫిబ్రవరి 03,మనం న్యూస్: తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి దివ్య ఆశీస్సులతో, హైదరాబాద్ కు చెందిన శ్రీ అష్టోత్తర శత (108) చుక్కల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో "నడు నడు నడు వెంకన్న కడకు – దివ్యాంగజన దివ్య దర్శనం" కార్యక్రమంలో భాగంగా, పలమనేరు నియోజకవర్గానికి చెందిన దివ్యాంగ భక్తుల శ్రీవారి దర్శనం 12వ యాత్ర మంగళవారం తిరుమలలో అత్యంత విజయవంతంగా పూర్తయ్యింది.తిరుమల శ్రీవారి దర్శనార్థం కోసం పలమనేరు నుంచి తిరుమలకు బయలుదేరిన దివ్యాంగ జన దివ్య భక్తుల బృందం బస్సును మంగళవారం ఉదయం పలమనేరు శాసన సభ్యులు ఎన్. అమర్నాథ్ రెడ్డి హాజరై యాత్రను జెండా ఊపి ప్రారంభించారు.ఈ పవిత్ర కార్యక్రమంలో మొత్తం 69 మంది పాల్గొన్నారు. వీరిలో 40 మంది దివ్యాంగ భక్తులు, 20 మంది వాలంటీర్లు, 9 మంది ట్రస్ట్ సమన్వయకర్తలు పాల్గొన్నారు.ఈ 12వ దివ్యాంగ జన దివ్య సేవ యాత్ర ద్వారా ఇప్పటివరకు మొత్తం 2,929 మంది భక్తులు శ్రీవారి దర్శన భాగ్యాన్ని పొందారు. ఈ దివ్యాంగ భక్తులు తిరుమలలోని సీనియర్ సిటిజన్ హాల్ ద్వారా, తిరుమల తిరుపతి దేవస్థానాల సమన్వయం, సహకారంతో, సౌకర్యవంతంగా, గౌరవప్రదంగా దర్శనాన్ని పొందారు.ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వేణు చుక్కల మాట్లాడుతూ

ఈ దివ్యాంగజన భక్తుల్లో చాలామందికి ఇది జీవితంలో మొదటిసారిగా శ్రీవారి దర్శన భాగ్యం కలిగించిందని ఈ పవిత్ర సేవా కార్యక్రమం విజయవంతానికి ప్రోత్సాహం, మార్గదర్శకం మరియు పరిపాలనా సహకారం అందించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, సమాచార సాంకేతిక శాఖ మంత్రి నారా లోకేష్, దేవాదాయ శాఖ మంత్రి అనం రామ నారాయణ రెడ్డి, ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ , ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి. ఎస్. మునిరత్నం, కుప్పం–పలమనేరు–మదనపల్లె పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డా. సురేష్ బాబు, టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు బి. ఆర్. నాయుడు, సభ్యులు వైద్యం శాంతారాం, అదనపు కార్యనిర్వాహక అధికారి వెంకయ్య చౌదరి, సీవీఎస్వో కె. వి. మురళీ కృష్ణ, ఉప కార్యనిర్వాహక అధికారి లోకనాథంకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా, రిమర్స్ ప్రత్యేక పాఠశాల ఫౌండర్ సెక్రటరీ సుధాకర్ మరియు పాఠశాల సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.అలాగే, ఈ కార్యక్రమాన్ని క్రమశిక్షణతో, సమర్థతతో విజయవంతంగా నిర్వహించిన తిరుమల తిరుపతి దేవస్థానాల ఆలయ సిబ్బంది, సీనియర్ సిటిజన్ హాల్ అధికారులు, విజిలెన్స్ మరియు భద్రతా సిబ్బంది, ట్రస్ట్ సమన్వయకర్తలు మరియు

గరుడ సేన వాలంటీర్లకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



## అత్యంత వైభవంగా శ్రీ కపిలేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు

- ఏర్పాట్లను పరిశీలించిన టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం



తిరుపతి (టిటిడి), ఫిబ్రవరి 3,మనం న్యూస్ : తిరుపతిలోని శ్రీ కపిలేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 8 నుండి 17వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ జేఈవో వి. వీరబ్రహ్మం చెప్పారు. శ్రీ కపిలేశ్వర స్వామివారి ఆలయంలో మంగళవారం జేఈవో అధికారులతో బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, స్వామివారి బ్రహ్మోత్సవాలకు ముందు ఫిబ్రవరి 4న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుందని అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేయాలన్నారు. ఫిబ్రవరి 15న మహాశివరాత్రి సందర్భంగా అధిక సంఖ్యలో విచ్చేసే భక్తులకు అన్నప్రసాదాలు, బాదంపాలు నిరంతరాయంగా అందించాలన్నారు. భక్తులను ఆకట్టుకునేలా ఆధ్యాత్మిక భక్తి సంగీత కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఆలయంలో పుష్కరిణిని పరిశుభ్రంగా ఉంచాలని, ఆకర్షణీయంగా పెయింటింగ్, రంగోలీలు, విద్యుత్, పుష్పాలంకరణలు ఏర్పాటు చేయాలన్నారు. స్వామివారి వాహనాల మరమ్మత్తులు, పటిష్టంగా క్యూలైన్లు, తిరుపతి నగరంలోని ప్రధాన కూడళ్లలో ఆర్చీ లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చలువ పందిళ్లు, తాగునీరు, అన్నప్రసాదాలు అందించేందుకు వీలుగా సకాలంలో ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. పారిశుధ్యానికి పెద్దపీట వేస్తూ, అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను, క్యూలైన్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమీక్షలో ఆలయ అర్చకులు,ఆలయ ప్రత్యేక అధికారి డి.ఫణి కుమార్ నాయుడు, రవాణా విభాగం జిఎం శేషారెడ్డి,గార్డెన్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, ఈఈ మల్లికార్జున్, అన్న ప్రసాదం డిప్యూటీ ఈవో సెల్వం, ఆలయ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# లడ్డులో కల్తీ నెయ్యి వాడారు అనేది వాస్తవం


- నరసింహ యాదవ్



తిరుపతి ఫిబ్రవరి 3 మనం న్యూస్:తిరుమల లడ్డు లో కల్తీ నెయ్యి వాడారు అని సుప్రీంకోర్టు డైరెక్షన్లో సిబిఐ ఏర్పాటు చేసిన ప్రాథమిక నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారని యాదవ కార్పోరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ అన్నారు. దీనిపైన సమగ్రంగా మూడు గంటల పాటు క్యాబినెట్ నివేదికలోని ప్రధానాంశాలను తీసుకొని నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో క్యాబినెట్ సమావేశంలో చర్చించి ఏదైతే నివేదన ఆధారంగా దానిపైన విచారణ కమిటీని వేయాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం జరిగింది.తిరుమల పవిత్రత విషయంలో ప్రజలందరు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎందుకంటే ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు,చంద్రబాబు నాయుడు గతంలో ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసినప్పుడు తీసుకున్న నిర్ణయాలు తిరుమల పవిత్రతను కాపాడే దాంట్లో తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి కూడా అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి ఇక్కడ భక్తుల మనోభావాలు అద్దం పట్టే విధంగా వ్యవహరిస్తోంది దన్నారు.తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డువిషయం లో మంచి నిర్ణయం తీసుకొని చైర్మన్ గా నియమించామన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సొంత బంధువుల్ని ఐదు సంవత్సరాల కాలంలో వైవి సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డిని ఇక్కడ చైర్మన్ లుగా నియమించి ఏ విధంగా హిందువుల మనోభావాలు,శ్రీవారి భక్తుల మనోభావాన్ని దెబ్బతీసే విధంగా కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా ప్రధాన ప్రసాదం ఎవరైనా తిరుమలలో లడ్డు అంటే అధ్యాత్మిక రాజధాని పిచ్చి ప్రతి ఒక్క భక్తుడు మహా ప్రసాదంగా భావించి వాళ్ళ గ్రామాలకు, పట్టణాలకు తీసుకు వెళ్తూ ఉంటారు. దీనికి సంబంధించి ప్రభుత్వం వచ్చిన వెంటనే నారా చంద్రబాబునాయుడు ప్రత్యేకంగా ఒక షిఫ్ట్ ని నియమించి తద్వారా జరిగిన ఏవైతే నెయ్యి కల్తీ విషయాలన్నీ కూడా ప్రజలకు తెలియ జేశారు.కల్తీ నెయ్యి నివేదిక ప్రభుత్వానికి చేరకముందే సుప్రీంకోర్టుకి ఇచ్చిన వెంటనే వీరు ఏ ఒక్క ఉద్దేశంతో ప్రెస్ మీట్ లు పెట్టి ఆ నివేదికను గురించి మాట్లాడతారు సమాధానం చెప్పాలన్నారు. 2019సంవత్సరం కు సంబంధించి ఎన్నికలు జరిగే ముందు పింక్ డైమండ్ ఆరోపణలు చేశారు.వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ఎందుకు మీరు విచారణ చేపట్లేదని నరసింహ యాదవ్ అన్నారు. ఒకపక్క నివేదిక రాకముందే మాజీ మంత్రి ఏ విధంగా మాట్లాడారో మనం చూసాం. ఏ విధంగా మీ యొక్క పరిపాలనలో కల్తీ జరిగిందా లేదా అనేది నివేదిక రూపంలో బహిర్గతం అయితే కూడా మళ్లీ పదేపదే కల్తి జరగనట్టు తెలుగుదేశం పార్టీపైన ఎదురుదాడికి సిగ్గులేకుండా మీరు ఏ విధంగా ప్రకటన చేస్తా ఉండారో ప్రజలందరూ, భక్తులందరూ కూడా గమనిస్తున్నారనిఅన్నారు. గతంలో చాలాసార్లు చెప్పానో మార్చి 22న వెంకటగిరి సభలో చెప్పడం జరిగింది. ఎందుకంటే మనం అందరం కూడా తిరుమల ప్రవిత్రతను కాపాడాలన్నారు.స్వామి వారి ప్రతిష్టను ఏ విధంగా మీరు నాశనం చేశారు ప్రజలందరూ, భక్తులందరూ కూడా గమనిస్తామన్నారు.ఈరోజు అడ్డదుడ్డంగా నిజం అపద్దం అయిపోదు అన్నారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ఐదు సంవత్సరాల కాలంలో తిరుమల పవిత్రతను ఏ విధంగా దెబ్బతీశారు మనమందరం ఒకసారి చూస్తే ఆ రోజు ఎవరైతే చైర్మన్లు వైవి సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి,గా వ్యవహరించారు అందరికీ తెలుసు అన్నారు. వై వి సుబ్బారెడ్డి ఢిల్లీలో శాంతిభద్రత విఘాతం కలుగుతుందని ధర్నా చేస్తారు.ఎవరు ఏవిధంగా మాట్లాడుతున్నారో రాబోయే రోజుల్లో కచ్చితంగా ఎవరు తప్పు చేసినా వదిలిపెట్టే ప్రసక్తే ఉండదు నారా చంద్రబాబు నాయుడు చెప్పడం జరిగిందన్నారు. తిరుపతిలో ఉన్న వాళ్ళు దేశవ్యాప్తంగానే ఇలాంటి వ్యక్తుల అసత్యపు ప్రచారాలకి ఫుల్ స్టాప్ పెట్టే విధంగా అందరూ ఇలాంటి వ్యక్తులు అక్కడ ప్రకటన పట్ల అప్రమత్తంగా ఉండి ఇలాంటి చర్యల్ని ప్రతి ఒక్కరు హిందువు ఖండించాలని ఈ సందర్భంగా కూడా తెలియజేశారు.

## అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించడం
# నా అదృష్టం అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి మనం న్యూస్ ఫిబ్రవరి 2026 భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని రాయచోటి పట్టణంలో ఆవిష్కరించడం నా అదృష్టమని రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి అన్నారు. రాయచోటిలో ప్రజా సంఘాలు రాయచోటి తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసుకున్న అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మంత్రి మండిపల్లి మంగళవారం ఉదయం ముఖ్యఅతిథిగా పాల్గొని విగ్రహావిష్కరణ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ సృష్టికర్త అయిన అంబేద్కర్ గారి ఆశయాలను నెరవేర్చడానికి ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకోవాలని ఇలాంటి వారి విగ్రహాలు ఎన్ని పెట్టిన తక్కువేనని అంబేద్కర్ తన కుటుంబ బాగోగులు కూడా చూసుకోకుండా దేశం కోసం సర్వం త్యాగం చేశారని ఇలాంటి మహనీయుల అడుగుజాడల్లో నడిచి ఒక మంచి సమాజాన్ని మనం నిర్మించుకోవాలని ఆయన అన్నారు. మనుషుల మధ్య జాతుల మధ్య మతాల మధ్య ఏర్పడే ఏ సమస్యకైనా పరిష్కారాన్ని చూపే విధంగా మనుషులందరూ సమాన హక్కుల అనుభవించే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ రచన చేశారని ఆయన అన్నారు. అంటరానితనం అమానుషమని అలుపెరగని పోరాటం అంబేద్కర్ చేశారని, దేశంలోనూ రాష్ట్రాలలోనూ కార్యనిర్వాహక వ్యవస్థలు ఎలా నడవాలి ఆ వ్యవస్థలు తప్పులు చేస్తే న్యాయవ్యవస్థ ఎలాంటి చర్యలు తీసుకోవాలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎలా నడవాలి ఇలాంటి విషయాలన్నీ కూడా ప్రపంచంలో ఏ రాజ్యాంగంలో లేని విధంగా భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించారని ఆయన కొనియాడారు. అమెరికా పార్లమెంటులో సైతం అంబేద్కర్ విగ్రహాన్ని పెడుతుంటే రాయచోటిలో ప్రజా సంఘాలు తాసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో పెట్టుకున్న అంబేద్కర్ విగ్రహాన్ని గత ప్రభుత్వం దాచిపెట్టి ఎక్కడ ఉందో కూడా చెప్పకుండా వారిని సతాయించారని భారతరత్న విగ్రహాన్ని ఎమ్మార్వో ఆఫీస్ లో దాచిపెట్టి అవమానపరిచారని ఆయన గత ప్రభుత్వాన్ని విమర్శించారు. గత ప్రభుత్వం ఎక్కడ నుండి అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించారో అదే స్థలములో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఎన్నికల సందర్భంగా తాను ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని ఆయన అన్నారు. అంతకుముందు సభా అధ్యక్షత వహించిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కమిటీ అధ్యక్షులు టి. ఈశ్వర్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పుడు కూడా రాయచోటికి ఎమ్మెల్యేలు గా ఎన్నికైన ఎవ్వరూ కూడా అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు డిమాండ్ తీర్చలేకపోయారని అది మండపల్లి రాంప్రసాద్ రెడ్డి కే దక్కిందని ఆయన అన్నారు. మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఎక్కడైతే అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించారు అదే స్థానంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి తన హామీలు నిలబెట్టుకున్నందుకు మంత్రి మండిపల్లికి ప్రజాసంఘాలు రుణపడి ఉంటాయని ఈశ్వర్ అన్నాడు. ఈ కార్యక్రమంలో విగ్రహ ఆవిష్కరణ కమిటీ నాయకులు రామాంజనేయులు ఏజీఎం రమణయ్య జీవానందం గిరిబాబు యాదవ్ టిడిపి నాయకులు విశ్వనాథ నాయక్ న్యాయవాది రెడ్డయ్య నాగ ముని చల్లారెడ్డయ్య బీవీ రమణ మల్లికార్జున ఇలియాస్ భాష శ్రీనివాసులు రమేష్ భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర కార్యదర్శి పల్లం తాతయ్య రెడ్డప్ప మారుతి జగన్మోహన్ హరిబాబు ఎమ్మార్పీఎస్ నాయకులు సురేష్ రామచంద్ర రోశయ్య ప్రజా సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు

## సీమ ప్రాజెక్టుల ద్రోహి వైసీపీనే
# శ్రీకాంత్ రెడ్డి రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు




రాయచోటి మనం న్యూస్ 03 రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులను నాశనం చేసిన వైసీపీ నాయకులు, నేడు మొసలి కన్నీరు కారుస్తూ దీక్షలు చేయడం హాస్యాస్పదమని రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు ధ్వజమెత్తారు మంగళవారం గాలివీడు రోడ్డులోని పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు సమావేశ ముఖ్యాంశాలువైసీపీ నిర్లక్ష్యం గత ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులకు కనీసం ₹2,000 కోట్లు కూడా ఖర్చు చేయలేదని రైతులకు అందించే డ్రిప్ పరికరాలను కూడా నిలిపివేసి రైతుల వెన్ను విరిచారని విమర్శించారు అన్నమయ్య ప్రాజెక్టు విషాదం అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 39 మంది ప్రాణాలు కోల్పోతే ఇప్పటివరకు దానిపై నోరు మెదపని మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డికి ప్రాజెక్టుల పేరుతో పోతిరెడ్డిపాడు వద్ద నిరసన తెలిపే నైతిక హక్కు లేదని మండిపడ్డారు కూటమి ప్రభుత్వ మార్క్ చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టిన 19 నెలల్లోనే ₹8,000 కోట్లు కేటాయించారని తుంగభద్ర గేటు సమస్యను కేవలం 5 రోజుల్లో పరిష్కరించి ప్రభుత్వ సమర్థతను చాటామన్నారు జలదాతలు 1983లో ఎన్టీఆర్ గారు గాలేరు-నగరి, కేసీ కెనాల్ వెలుగోడు వంటి ప్రాజెక్టులతో సీమను రత్నాలసీమగా మార్చడానికి పునాది వేశారని వాటిని చంద్రబాబు గారు పూర్తి చేస్తున్నారని తెలిపారువృథాగా సముద్రంలోకి పోతున్న 2,000 టీఎంసీల గోదావరి జలాలను సీమకు మళ్లించి శాశ్వత నీటి భద్రత కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రసాద్ బాబు స్పష్టం చేశారు. రాజకీయ లబ్ధి కోసం ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టిస్తే వైసీపీకి 11 సీట్లు కూడా దక్కవని ఆయన హెచ్చరించారు.

# 30% మధ్యంతర భృతిని ప్రకటించాలి

- NTA రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు.*





మదనపల్లె, ఫిబ్రవరి 03,మనం న్యూస్.: ప్రభుత్వం వెంటనే 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించి అమలు చేయాలని నోబెల్ టీచర్స్ అసోసియేషన్ (NTA) రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు ప్రభుత్వాన్ని కోరారు . నేడు మదనపల్లె పట్టణము లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షులు నల్లమల రామాంజుల అధ్యక్షతన జరిగిన విద్యాసదస్సు సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొండూరు శ్రీనివాసరాజు గారు మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాల విద్యపై బడ్జెట్లో అధిక శాతం నిధులు ఖర్చు చేస్తూ వినూత్న కార్యక్రమాల ద్వారా పాఠశాలల అభివృద్ధికి మరియు విద్యాభివృద్ధికి కృషి చేస్తోందని, ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చడానికి ఉపాధ్యాయుల లోకం కూడా శక్తి వంచన లేకుండా ఉపాధ్యాయులందరూ కృషి చేస్తున్నారని, కావున ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమంపై కూడా దృష్టి నిలపవలసిన అవసరం ఉందని, గత PRC గడువు ముగిసి ఇప్పటికే రెండు సంవత్సరాల ఆరు నెలల కాలం పూర్తి అయ్యినందున, జూలై 2023 నుంచి ఉద్యోగ ఉపాధ్యాయులకు నూతన పిఆర్సి అమలు చేయవలసి ఉన్నందున, ఉద్యోగులు ప్రభుత్వంపై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా, సంక్రాంతి కానుకగా వెంటనే PRC కమిషన్ నియమించి మధ్యంతర భృతిని ప్రకటించాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల హామీతో పాటు ఇటీవల ఉద్యోగ సంఘాలకు గౌరవ ముఖ్యమంత్రి గారు PRC మరియు మధ్యంతర భృతిపై స్పష్టమైన హామీ ఇచ్చినందున, హామీ నెరవేర్చే దిశగా ప్రభుత్వం కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ప్రస్తుతం సంక్రాంతి కానుకగా ప్రభుత్వం CPS ఉద్యోగులకు విడుదల చేసిన 2018,2019 వ సంవత్సర కరువు బత్యం బకాయిలు చాలామంది ఉద్యోగులకు తమ ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలలోను , CPS ఉద్యోగులకు నగదు రూపంలో జమ కాలేదని అలాంటివారికి తిరిగి బిల్లు పెట్టుకునే విధంగా ప్రభుత్వం అవకాశం కల్పించాలని, ఈ విద్యా సంవత్సరంలో మిగిలిన నాలుగు ఐచ్ఛిక సెలవులు వ్యక్తిగతంగా కాకుండా గతంలో లాగా పాఠశాల మొత్తానికి ఇచ్చే విధంగా అధికారులు పునరాలోచించాలని, CRMT లు వారి సమస్యలపై ఉద్యమ కార్యాచరణ దిశగా వెళుతున్నందున ప్రభుత్వం వెంటనే వారి ప్రధాన డిమాండ్ లైన మినిమం టైం స్కేల్ (MTS) అమలుచేసి మిగిలిన వారి న్యాయబద్ధమైన కోర్కెలను పరిష్కరించాలని, సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు TET అర్హతను రద్దు చేయాలని, బదిలీల చట్టం అనుసరించి పదోన్నతులకు , బదిలీలకు షెడ్యూల్ విడుదల చేయాలని, పంచాయితీరాజ్ శాఖ లాగా విద్యా శాఖలో కూడా ప్రత్యేక క్యాడర్ లను సృష్టించడం లేదా ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారానైనా కామన్ సర్వీస్ రూల్స్ ద్వారా విద్యాశాఖలో ఉన్న అన్ని క్యాడర్లకు పదోన్నతులు ఈ విద్యా సంవత్సరంలో జరిగేలా కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.

**అన్నమయ్య జిల్లా NTA ప్రధాన కార్యదర్శిగా భాస్కర్ రెడ్డి ఎంపిక**

విద్యా సదస్సు అనంతరం ఇటీవల జిల్లాల పునర్విభజనలో భాగంగా మదనపల్లె కేంద్రంగా అన్నమయ్య జిల్లా పునర్వ్యవస్థీకరణ అయిన దృష్ట్యా అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శిగా భాస్కర్ రెడ్డిని , జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షునిగా ఇస్మాయిల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో అందుబాటులో ఉండి, ఉపాధ్యాయ సేవకు అంకితం అవుతామని తెలిపారు . కార్యక్రమంలో NTA జిల్లా ఆర్థిక కార్యదర్శి కొండూరు మురళీమోహన్ రాజు అసోసియేట్ అధ్యక్షులు K. కులశేఖర్ రెడ్డి, పఠాన్ మహమ్మద్ ఖాన్, ఏ. షాజహాన్, ఇస్మాయిల్, అసదుల్లా షా,బి. రఫీఉల్లా ఖాన్, కె. సలీం ఖాన్, కళ్యాణి, భార్గవి, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఉద్యానవన పంటలపై అవగాహన పెంచి
# రైతులు వాటి వైపు మొగ్గు చూపేలా చర్యలు చేపట్టాలి....

- వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం పెరగాలి.....
- రైతన్న మీకోసం కార్యక్రమంతో పాడిపశువుల రైతులను సమన్వయం చేసి ఆర్థిక అభివృద్ధిని సాధించాలి....
- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



మదనపల్లి, ఫిబ్రవరి 03:మనం న్యూస్:రైతులకు ఉద్యానవన పంటలపై అవగాహన పెంచి రైతులను ఉద్యానవన పంటల వైపు మొగ్గు చూపేలా చర్యలు చేపట్టాలని, వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం పెరగాలని, రైతన్న మీకోసం కార్యక్రమంతో పాడిపడి పాడి పశువుల రైతులను సమన్వయం చేసి ఆర్థిక అభివృద్ధిని సాధించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం..... జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, సూక్ష్మ నీటిపారుదల శాఖ, మార్కెటింగ్, పశుసంవర్ధకం, తదితర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో ఆయా శాఖల పురోగతిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ సమీక్షిస్తూ.... ఈ-క్రాప్ బుకింగ్ పై జిల్లాలోని అన్ని మండలాలకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని, ఎప్పటికప్పుడు నిర్దేశించిన లక్ష్యాలపై సమీక్షించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. సి సి ఆర్ సి కార్డులకు సంబంధించి 100 కంటే తక్కువగా రిజిస్టర్ చేసిన మండలాలు వెంటనే ఆయా మండలాలకు కేటాయించిన లక్ష్యాలను చేరుకోవాలని, రెవెన్యూ శాఖతో సమన్వయం చేసుకొని ఈ విషయంపై ఎప్పటికప్పుడు సమీక్షించి పురోగతిని సాధించాలన్నారు. భూ నాణ్యత పరీక్షలను అన్ని మండలాలలో ప్రారంభించి లక్ష్యాలను చేరుకోవాలని ఆదేశించారు. జిల్లాలో అందుబాటులో ఉన్న యూరియా పై సమీక్షించగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దీనిపై కలెక్టర్కు వివరిస్తూ అన్నమయ్య జిల్లాలో 1900 ఎంటిఎస్ యూనిట్ల యూరియా అందుబాటులో ఉందని, మరో 2000 ఎంటిఎస్ యూనిట్ల యూరియా జిల్లాకు రానుందని పేర్కొన్నారు. జిల్లాలో ఏరియా కొరత ఎట్టి పరిస్థితుల్లో రాకూడదని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విత్తనాల పంపిణీ పై సమీక్షించగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జిల్లా కలెక్టర్కు వివరిస్తూ అన్నమయ్య జిల్లాలో రవి సీజన్ కు సంబంధించి వేరుశనగ మరియు ఉలవల విత్తనాల పంపిణీ పూర్తయిందని తెలిపారు. ఖరీఫ్ సీజన్ కు సంబంధించి వేరుశెనగ పంటకు కావలసిన విత్తనాల పంపిణీ త్వరలో పూర్తవుతుందని తెలిపారు. జలధార ప్రాజెక్టు అమలవుతున్న కారణంగా అన్నమయ్య జిల్లాలో రబీ సీజన్లో 100% వ్యవసాయ భూమి సాగులోకి వచ్చిందన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులను వరి పంట నుండి ఉద్యాన పంటలు వైపు మళ్ళించాలని దీనిపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. విత్తనాలు ఎరువుల నాణ్యతలో ఎక్కడ రాజీ ఉండరాదని ఆదేశించారు. పిఎం కిసాన్ కార్యక్రమంలో రైతులు అందించిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని, డ్రోన్ల వినియోగాన్ని వ్యవసాయంలో పెంచే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉద్యానవన శాఖపై సమీక్షిస్తూ... జిల్లాలో ఉద్యాన పంటల విస్తీర్ణం పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండలాల వారీగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకొని అమలు చేయాలన్నారు. రాయలసీమ ప్రాజెక్టు పై జిల్లాలోని అన్ని రైతు సేవా కేంద్రాలను దృష్టిలో పెట్టుకొని కార్యాచరణను తయారు చేయాలన్నారు. జిల్లాలోని ఉద్యానవన శాఖకు సంబంధించిన అధికారులు మరియు సిబ్బందితో ఎప్పటికప్పుడు సమీక్షించి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని ఆదేశించారు. సూక్ష్మ నీటిపారుదల శాఖపై సమీక్షిస్తూ.... 2025-26వ సంవత్సరానికి గాను నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలని సూక్ష్మ నీటిపారుదల రిజిస్ట్రేషన్ లను పెంచాలని ఆదేశించారు. మండలం వారీగా నిర్దేశించిన లక్ష్యాలపై సమీక్షించి ప్రతి మండలము 100% లక్ష్యాలని చేరుకోవాలని ఆదేశించారు. పశుసంవర్ధక శాఖ పై సమీక్షిస్తూ.....జిల్లాలో వ్యాధి నివారణ టీకాలు మరియు పశు ఆరోగ్య శిబిరాల నిర్వహణలో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసి మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. జిల్లాలో ఉన్న పాడి పశువులకు భీమా సదుపాయాన్ని కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉత్పత్తి అవుతున్న పాల యూనిట్లను పెంచి పాడిపశువుల రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయాలన్నారు. రైతన్న మీకోసం కార్యక్రమంలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు సరిపడా నగదును సమకూర్చి పాడిపశువుల యూనిట్లను కొనుక్కునేలా సదుపాయాన్ని అందించాలని పిడి డిఆర్డిఏని ఆదేశించారుమార్కెటింగ్ శాఖపై సమీక్షిస్తూ గుర్రంకొండ మరియు మదనపల్లి మార్కెట్ యార్డులలో టమాట రేటు రైతులకు గిట్టుబాటు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



## గ్రామ కమిటీలదే భవిష్యత్.. పెద్ది రెడ్డి

మనం న్యూస్ సదుం ఫిబ్రవరి 3:అన్నమయ్య జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుం మండలం యర్రాతివారిపల్లి బురుజు బండపై వెలసిన శ్రీ కోటమల అయ్యప్ప ఆలయం సమీపంలో రాష్ట్ర వైసీపీ కార్యదర్శి పెద్ది రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నియోజకవర్గం గ్రామకమిటి సమావేశం జరిగింది. ఈసమావేశంలో మాజీ మంత్రి పుంగనూరు శాసన సభ్యులు పెద్ది రెడ్డి రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామ కమిటీ సభ్యులపై వైసీపీ పార్టీ భవిష్యత్ ఆధారపడి ఉందన్నారు.ప్రతి కార్యకర్తలు ఇప్పటి నుండి పార్టీ బలోపేతం కోసం సైనికుల్లా పనిచేయాలన్నారు ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడమే కాకుండా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం చెందిన విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. తంబళ్లపల్లి శాసన సభ్యులు పెద్ది రెడ్డి ద్వారకానాథ్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు పెద్ది రెడ్డి కుటుంబం యల్లపుడు అండగా వుంటుందని భరోసా ఇచ్చారు ఈకార్యక్రమంలోమాజీ ఎంపీ రెడ్డెప్ప,మాజీ శాసన సభ్యులు కరుణాకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వైసీపీ నాయకులు పోకల అశోక్,అనిషా రెడ్డి, పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు మాజీ ఎమ్మెల్సీ జయచంద్ర నాయుడు దంపతులకు ఆహ్వానం.



సత్యవేడు, ఫిబ్రవరి 03,మనం న్యూస్. నాగలాపురం మండలం లోని సురుటపల్లి లో వెలసిన శ్రీ సర్వమంగళ దేవి సమేత పల్లికొండేశ్వర స్వామి ఆలయం లో నిర్వహించే మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని మాజీ ఎమ్మెల్సీ కందేరి జయచంద్ర నాయుడు, కందేరి విష్ణు కుమారి దంపతులకు మంగళవారం ఆహ్వానం పలికారు. ఈ నెల 7వ తేదీ శనివారం శ్రీ పల్లికొండేశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేయనున్నారు. 8వ తేదీ ఆదివారం ఉదయం ఆలయంలో ద్వజారోహణం, సాయంత్రం స్వామి, అమ్మవార్లకు పల్లకి సేవ నిర్వహిస్తారు. మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో తొలి సేవ అయిన పల్లకి సేవ ఉభయదారు గా మాజీ ఎమ్మెల్సీ కందేరి జయచంద్ర నాయుడు కుటుంబం వ్యవహరించడం ఆనవాయితీగావస్తోంది. పల్లకి సేవలో పాల్గొని స్వామి, అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని ఆలయ అధికారులు, అర్చక బృందం మాజీ ఎమ్మెల్సీ కందేరి జయచంద్ర నాయుడు, కందేరి విష్ణు కుమారి దంపతులకు సాంప్రదాయబద్ధంగా ఆహ్వానం పలికారు.

## మానవత్వం చాటుకున్న ఎస్సై తేజస్విని



కార్వేటినగరం. ఫిబ్రవరి 3.( మనం న్యూస్): కార్వేటి నగరం తన సమస్య చెప్పుకోడానికి ఒక ఫిర్యాది వచ్చాడు..కూతురు కొడుకు ఎవరు నా గురించి పట్టించుకోరని చెప్పాడు.రాత్రి నుంచి ఏమి తినలేదు అని చెప్పడంతో వెంటనే అతనికి ఏమి కావాలో అడిగి తెలుసుకొని టిఫిన్ తెప్పించడం జరిగింది...ఫిర్యాదు దారుని దగ్గర కూర్చొని తన సమస్య ఏంటి అని అడిగి తెల్సుకోవడం జరిగింది..ఇలాంటి పోలీసులు సమాజానికి మంచి పేరు తో సహా పోలీస్ డిపార్ట్మెంట్ కి మంచి పేరు తో పాటు సమాజం లో పోలీస్ ల పైన నమ్మకం పెరుగుతుందని మండల ప్రజలు హర్షం వ్యక్తం చేసారు.ఇలాంటి వి అరుదు గా జరుగుతుంటాయి అని ప్రజలు తెలియచేసారు.

## బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



కార్వేటినగరం. ఫిబ్రవరి3. ( మనంన్యూస్): కార్వేటి నగరంలో వెలిసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అమ్మవారికి పాలు పెరుగుతేనే హరిద్రవ చందనం కూడిన అభిషేక అర్చన ఉభయ దాత గట్టుబంగారయ్య నిర్వహించారు. భక్తులకు అంబిలి. పులిహోర. ప్రసాదంగా పంచి పెట్టారు మధ్యాహ్నం ఆలయం వద్ద అమ్మవారికి మహిళలు పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఆలయం వద్ద అమ్మవారికి రాహుకాలం పూజలు కుంకుమార్చనలు దీపారాధన నిర్వహించారు. భక్తుల అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్ రాయల్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అమ్మవారిని అదిక సంఖ్యలో దర్శించుకున్నారు.

## పార్టీ పటిష్టత కోసం పంచాయతీల్లో గ్రామ కమిటీలను ఏర్పాటు.

సత్యవేడు, ఫిబ్రవరి 03,మనం న్యూస్. అన్ని గ్రామ పంచాయతీ ల్లో పార్టీ పటిష్టత కోసం గ్రామ కమిటీలు ఏర్పాటు చేయాలనీ వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి కోరారు.వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధిష్టానం ఆదేశాల తో స్థానిక పార్టీ కార్యాలయంలో గ్రామ కమిటీలు,అనుబంధ విభాగాల ఏర్పాటుపై నాయకులు,కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా సుశీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ 15 మందితో కూడిన గ్రామ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. యువత,మహిళ,రైతు,విద్యార్థి,బిసి,ఎస్సీ, సోషల్ మీడియా తదితర ఏడు అనుబంధ విభాగాలను కూడా నియమించాలని ఆయన వివరించారు.ఒక్కో అనుబంధ విభాగానికి తొమ్మిది మందిని నియమించుకోవాలని సూచించారు..రాబోవు ఎన్నికలను సమర్ధవంతంగా ఎదుర్కోవడానికి ఇప్పటినుంచి క్షేత్రస్థాయిలో పార్టీని బొలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమం లో వైఎస్ఆర్సిపి రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఏవీఎం బాలాజీ రెడ్డి, నాయకులు నిరంజన్ రెడ్డి,బుజ్జి రెడ్డి,గురుప్రసాద్,మస్తానమ్మ, ఆనంద రెడ్డి,రంజిత్,వెంకటేశులు,రాబర్ట్,సురేష్, శ్రీరాములు రెడ్డి,ఎంపీ రవి,చిన్నబ్బ,పూల పలని, జోసఫ్,సాహుల్ బాషా,ఆనందన్ నాగరాజు,ఈశ్వరయ్య,కుమార్,వైస్ ఎంపీపీ శరవణ,ఎంపీటీసీ బాలయ్య,సర్పంచ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



కార్వేటినగరం. ఫిబ్రవరి 3.( మనం న్యూస్) కార్వేటినగరం లో వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయంలో స్వామివారికి పాలు పెరుగు తేనె చందనం పసుపు కొబ్బరి నీళ్లతో అభిషేకించారు. భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఉభయ దాతలుగా రామలింగం వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రామ్ శెట్టి రాజశేఖర్, కమిటీ సభ్యులు రాధాకృష్ణ యాదవ్, వినయ్, గోవింద స్వామి, తులసి, సెల్వి, అమరావతి. కమిటీ సభ్యులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## సచివాలయం సర్వే రోజుల్లో మినహాయింపు ఇవ్వండి



శ్రీకాళహస్తి, పిబ్రవరి 03,మనం న్యూస్. సచివాలయం సర్వే సమయంలో డిపార్ట్మెంట్ విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని లేదంటే విధుల నుంచి తప్పుకుంటామని జె ఎల్ ఎమ్ గ్రేడ్ -2 ఉద్యోగులు తేల్చి చెప్పారు. 24 గంటలు అందుబాటులో ఉంటూ , ఆదివారం కూడా సెలవు అనేది లేకుండా ప్రజలకు నాణ్యమైన విద్యుత్ ని అందించడానికి ప్రమాదకర పరిస్థితులు లో పని చేస్తున్నామని కాబట్టి సచివాలయ సర్వే ల నుంచి పూర్తిగా మినహాయింపు కోరుతూ సి ఎస్ని కోరగా వెంటనే అన్ని జిల్లాల కలెక్టర్ లకి ఆదేశాలు జారీ చేశారని తెలిపారు., కానీ ఇప్పుడు మళ్లీ సచివాలయ సర్వే లు చేయాలని విద్యుత్ అధికారులు ఒత్తిడి తెస్తున్నారు అని , అలాంటి రెండు రకాల పనుల మధ్య ఒత్తిడి తో ప్రమాదకర పరిస్థితులు లో పనులు చేయటం తమ వల్ల కాదు అని వారు సబ్ డివిజన్ అధికార్లకు విన్నవించారు. సచివాలయ సర్వే లు చేయాల్సిన రోజుల్లో పూర్తిగా డిపార్ట్మెంట్ విధుల నుంచి మినహాయింపు ఇస్తేనే చేస్తామని , లేకపోతే సర్వే లు చేసే పరిస్థితి లేదని వారు తేల్చి చెప్పారు.

## మీకో రూలు మాకో రూలా

- అంబటి కుమార్తె ప్రెస్ మీట్ పై స్పందించిన. కలప రవి



పీలేరు ఫిబ్రవరి 3 మనం న్యూస్: వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కుటుంబ సభ్యులను అంబటి రాంబాబు, కొడాలి నాని మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి, జక్కంపూడి చంద్రశేఖర్ రెడ్డి విమర్శిం చినప్పుడు అప్పుడు కాపులు గుర్తు రాలేదా ఇప్పుడు సీఎంను బూతులు తిట్టిన మీ నాన్నను అరెస్టు చేసి జైలుకు పంపితే ఇప్పుడు కాపులు పవన్ కళ్యాణ్ గుర్తుకొచ్చారా మీ నాన్నకు ఒక రూలు మిగతా వారికి ఒక రులా గత ప్రభుత్వం వైసీపీ పాలనలో నానా బూతులు తిట్టి పవన్ కళ్యాణ్ కుటుంబ సభ్యులను తెలుగుదేశం కుటుంబ సభ్యులను బండబూతులు తిట్టి వికృతానందం పొందిన అప్పుడు కాపులు గుర్తుకు రాలేదా తల్లి అప్పుడు పవన్ కళ్యాణ్ కుటుంబ సభ్యులు గుర్తుకు రాలేదా అప్పుడు మీరు స్పందించలేదు వారి పైన చేసిన వ్యాఖ్యలను ఖండించలేదు ఇప్పుడు నాన్నకు జరిగితే ఆగ మేఘాల మీద పవన్ కళ్యాణ్ స్పందించాలి కాపులు స్పందించాలి అని కులానికి ఆపాదిస్తున్న మీరు ఆ రోజుల్లో మీ వాదన మీ స్పందన ఉంటే ఎంతో హుందాగా గౌరవంగా ఉండేది అప్పుడు బయటకు రాని మీరు ఇప్పుడు బయటకు వచ్చి ప్రెస్ మీట్ లు పెట్టడం కాపులను స్పందించమని అడగడం పవన్ కళ్యాణ్ స్పందించాలని చెప్పడం విడ్డూరంగా ఉంది తల్లి అని ఉమ్మడి చిత్తూరు జిల్లాల జనసేన పార్టీ కార్యదర్శి కలప రవి మీడియాతో అన్నారు. ఏది ఏమైనా ప్రభుత్వాలు ఎవరు అధికారంలో ఉన్న నాయకులకుటుంబ సభ్యులను ముఖ్యంగా మహిళలను కించపరిచే విధంగా మాట్లాడడం ఎంతవరకు సమంజసమో ఒక మహిళగా మీరు ఆలోచించాలి అని ఆక్షేపించారు. మాజీ కేంద్ర మంత్రిసినీనటుడుచిరంజీవి, పవన్ కళ్యాణ్ కుటుంబ సభ్యులు తల్లిని కించపరిచే విధంగా వైసిపి నాయకులు మాట్లాడి నప్పుడు సాటి మహిళలు మీకు గుర్తుకు రాలేదా తల్లి అప్పుడు కాపులని గుర్తించలేదు స్పందించలేదేమో? కాపులను వైసీపీ నాయకులు తిట్టినప్పుడు మీ స్పందన ఎక్కడ తల్లి అని గాటుగా అంబటి రాంబాబు కూతురిని ప్రశ్నించారు? కలప రవి.

## కనికరం లేని రెవెన్యూ..!!

- వేడుకున్నా చెట్లు తొలిగించారు
- న్యాయం చేయాలని మహిళ ఆవేదన




కురబలకోట, ఫిబ్రవరి 3, మనం న్యూస్ : మా భూమిలో రెవెన్యూ వారు అన్యాయంగా చెట్లు తొలగించారని బాధిత మహిళ అంగళ్లు గ్రామంలోని పెద్దకటవకు చెందిన కవిత ఆవేదన వ్యక్తం చేశారు. తనకు. న్యాయం చేయాలని ఉన్నతాధికారులకు వినతి పత్రం పంపినట్లు మంగళవారం తెలిపారు. విశ్వం కళాశాల సమీపంలో తమకు ఎకరా 43 సెంట్లు డికేటీ భూమి ఉందన్నారు. వంశ పారంపర్యంగా 40 ఏళ్లుగా తమ అనుభవంలో ఉందన్నారు. గతంలోఉన్న అధికారులు కూడా తమ అనుభవంలో భూమి ఉన్నట్లు దృవీకరణ పత్రాలు పొందామన్నారు. మంగళవారం స్థానిక రెవెన్యూ సిబ్బంది ఏళ్లుగా తమ అనుభవంలో ఉన్న భూమిలో ప్రవేశించి వివిధ రకాల చెట్లును నిర్దాక్షిణ్యంగా తొలగించారన్నారు. ప్రాదేయపడ్డా కనికరం చూపలేదన్నారు. రెండు బోర్లు, ట్రాన్స్ ఫార్మర్, ఇళ్లు, వాటికి,విద్యుత్ కనెక్షన్లు కూడా అధికారికంగా ఉన్నాయన్నారు. ఇంటి పన్నులు కూడా ఉన్నాయన్నారు. అన్నీ ఉన్నా ఈ భూమి తమది కాదంటూ రెవెన్యూ వారు మాట మాత్రం కూడా చెప్పకుండా పెరుగుతున్న చెట్లను తొలగించడం అన్యాయమన్నారు. అంతేగాకుండా 2023 నుండి ఈ భూమిపై హై కోర్టులో కేసు కూడా నడుస్తోంద న్నారు. ఈ విషయమై మండల రెవెన్యూ అధికారి శేషాద్రి శర్మను విచారించగా సదరు భూమి వంక పొరంబోకుగా రికార్డులలో ఉందన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో చెట్లను తొలగించడం జరిగింధన్నారు.

## అదుపుతప్పిన ద్విచక్ర వాహనం ఇద్దరికి గాయాలు.

చౌడేపల్లి ఫిబ్రవరి 3 మనం న్యూస్: రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డ సంఘటన మంగళవారం రాత్రి చౌడేపల్లి మండలంలో చోటుచేసుకుంది చౌడేపల్లి పుంగనూరు ప్రధాన రహదారిలో చౌడేపల్లి వైపు వస్తున్న టూవీలర్ అదుపుతప్పి కిందకు పడింది ఈ ప్రమాదంలో బూరుగు పలికి చెందిన దేవరాజులు 50 నవీన్ 25 లకు గాయాలయ్యాయి స్థానికులు 108 సేవల ద్వారా ఆరోగ్య కేంద్రానికి తరలించారు

## సోలార్ ప్లాంట్ నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన తాసిల్దార్ పార్వతి. మరియు ట్రాన్స్కో సిబ్బంది.



చౌడేపల్లి ఫిబ్రవరి 3 మనం న్యూస్: సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించినట్లు తహసిల్దార్ పార్వతి తెలిపారు మండలంలోని పెద్ద కొండా మరి గడ్డం వారి పల్లి పంచాయతీలలో గల పలు ప్రాంతాలలో సోలార్ ప్లాంట్ కోసం స్థలాన్ని పరిశీలించినట్లు ఆమె వివరించారు 10 నుంచి 15 ఎకరాల వరకు ప్లాంట్ కోసం పరిశీలిస్తున్నట్లు తెలిపారు ట్రాన్స్కో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## భాష్యం సెంట్రల్ స్థాయి పోటీల్లో విజేతగా నిలిచిన శ్రీకాళహస్తి ప్రవాసిని.



శ్రీకాళహస్తి, పిబ్రవరి 03,మనం న్యూస్. హాస్యం విద్యాసంస్థల ఆధ్వర్యంలో జరిగిన భాష్యం లెక్సికన్ లీగ్ ఎస్పెల్ఒడ్ ఒడిస్సీ 2025-26 సెంట్రల్ లెక్సికన్ లెజెండ్స్ స్పెల్ బి పోటీలలో భాష్యం స్కూల్ ఏపీ మొత్తానికి తిరుపతి జోన్ శ్రీకాళహస్తి బ్రాంచ్ కి చెందిన ఎం. ప్రవాసిని ఛాంపియన్ గా నిలిచింది. ఈ సందర్భంగా భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ చేతుల మీదుగా గోల్డ్ మెడల్, జ్ఞాపికలు బహుకరించారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారి ఎం.ప్రవాసినిని అభినందించారు.



## విద్యార్థి సంఘాల నేతలను కిడ్నాప్

- చేయడం సమంజసం కాదు: అంగేరి పుల్లయ్య.

శ్రీకాళహస్తి, పిబ్రవరి 03,మనం న్యూస్. శ్రీవిద్యానికేతన్ లో విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం ఆందోళనకు వెళ్లిన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్, ఎస్వీయూ నాయకుడు వినోద్ లపై యాజమాన్యం దాడికి దిగి కిడ్నాప్ చేయడం సమంజసం కాదని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య అన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులపై దాడి, కిడ్నాప్ కు వ్యతిరేకంగా మంగళవారం స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. విద్యానికేతన్ లో విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని తల్లి, తండ్రులు ఆరోపిస్తున్నారని పుల్లయ్య తెలిపారు. ప్రశ్నిస్తే విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. విద్యార్థి సమస్యలపై ఆందోళన చేపట్టేందుకు వెళ్లిన ఎస్ఎఫ్ఐ నాయకులపై దాడి చేసి కిడ్నాప్ చేయడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. ఇందుకు విద్యానికేతన్ వ్యవస్థాపకుడు మోహన్ బాబును, మంచు విష్ణును బాధ్యులను చేస్తూ అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, గంధం మణి, కుమార్, వేణు, వెంకటేష్, గురునాథం తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ వన్ ఉత్తీర్ణత పొందిన కృష్ణవేణి కీ సన్మానం

- మండల పార్టీ అధ్యక్షుడు..గంధమనేని జయశంకర్ నాయుడు



ఎస్ ఆర్ పురం ఫిబ్రవరి 3 మనం న్యూస్ : ఎస్ఆర్ పురం మండలం లోని జీఎంఆర్ పురం పంచాయతీ వడ్డీ కండిగ గ్రామానికి చెందిన దొరస్వామి కుమార్తె కృష్ణవేణి గ్రూప్ వన్ గ్రూప్ టు లో ఉత్తీర్ణత పొందిన శుభ సందర్భంగా కృష్ణవేణిని అభినందించి ఆమెకు సన్మానించి సత్కరించి స్వీట్ తినిపించిన ఎస్ఆర్ పురం మండల అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు.. ఈ సందర్భంగా గంధమునేని జయశంకర్ నాయుడు మాట్లాడుతూ మన మండలంలో కృష్ణవేణి గ్రూప్ వన్ సెలెక్ట్ అవడం మన చిత్తూరు జిల్లాకి మన మండలానికి మన గ్రామానికి ఆదర్శమని కృష్ణవేణికి తెలియజేశారు..కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు అనడానికి కృష్ణవేణి ఆదర్శమని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## వాయులింగేశ్వరుని సేవలో పలాస ఎమ్మెల్యే



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 03,మనం న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయులింగేశ్వరుని గౌతు శిరీష, ఎమ్మెల్యే,పలాస కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనానికి విచ్చేసి యున్నారు.ఆలయ అధికారులు వారిని సాదరంగా ఆహ్వానించి వారికి రాహు కేతు పూజలు, అంతరాలయ దర్శనము, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేయడమైనది.సదరు కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన మహిళ ఆచూకీలభ్యం



మదనపల్లె, ఫిబ్రవరి 3,మనం న్యూస్.చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ చే నడపబడుతున్న ఆనంద వృద్ధాశ్రమం నందు జనవరి 3o,2026 వ తేదీన ఉదయం తప్పిపోయిన శేషమ్మ అనే మహిళ మంగళవారం సాయంకాలం 3 గంటల సమయంలో సిటిఎం తిరుణాల దగ్గర ఉండగా మన సిబ్బంది కనుగొని ఇక్కడికి తీసుకురావడం జరిగింది. శేషమ్మ అనే మహిళ ఈమె గత సంవత్సర కాలంగా మన ఆశ్రమం నందు ఆశ్రయం పొందుతున్నది ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ రాధిక పరీక్షించి మతిస్థిమితం లేదని చెప్పారు.మతిస్థిమితం లేనందున పలుమార్లు మన ఆశ్రమం నుండి వెళ్లిపోయి మళ్ళీ తిరిగి వచ్చినది. ఈమె కోసం ఎవరు గాని రాలేదు. పేరు శేషమ్మ అని చెబుతోంది ఈమె ఆచూకీ తెలిసిన వారు ఎవరైనా ఉంటే మన చైతన్య స్వచ్ఛంద సేవ సంస్థ చే నడపబడుతున్న ఆనంద వృద్ధాశ్రమాన్ని సందర్శించి వారి అయిన వారు ఉన్నవారి చెంత కు చేర్చాగలరని మనవి.

## శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న నందమూరికళ్యాణ్ రామ్



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 03,మనం న్యూస్: శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని నందమూరి కళ్యాణ్ రామ్ మంగళవారం దర్శనానికి విచ్చేసి యున్నారు.ఆలయ అధికారులు వారిని సాదరంగా ఆహ్వానించి వారికి రాహు కేతు పూజలు, అంతరాలయ దర్శనము, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేయడమైనది.సదరు కార్యక్రమంలో ఆలయ ఏపిర్వో రవి , ఆలయ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి. టీడీపీ నాయకులు నాగమల్లి దుర్గాప్రసాద్, బాలాజీ రెడ్డి పాల్గొన్నారు.

## మంచు మోహన్ బాబుకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవ ఆహ్వానిక పత్రిక అందజేత



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 03,మనం న్యూస్:మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ఆహ్వానిక పత్రికను మంచు మోహన్ బాబు, మాజీ ఎంపీ & శ్రీ విద్య నికేతన్ విద్యా సంస్థల అధినేతకు అందజేసి వారిని ఆ హ్వానించ డ ం అ యిన ది. స ద రు కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యురాలు కోలా వైశాలి, బీజేపీ నాయకులు కోలా ఆనంద్, ఆలయ ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం, భరత్ నాయుడు పాల్గొన్నారు.

## తిరుమల లడ్డూ కల్తీపై జనసేన ఫైర్

- దోషులకు కఠిన శిక్ష తప్పదు" జనసేన నాయకులు పసుపులేటి నవీన్ కుమార్



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 03,మనం న్యూస్: జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకుతిరుమల తిరుపతి దేవస్థానాల పవిత్ర లడ్డూపై వైసీపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని, అసత్య ఆరోపణలను జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది.లడ్డూ తయారీలో నిబంధనలకువిరుద్ధంగా,రసాయనాలు కలిపిన నెయ్యి, మాంసకృతులతో తయారు చేసిన అనుమానాస్పద పదార్థాలు,అసలు లడ్డూ తయారీకిఉపయోగించాల్సిన సంప్రదాయ పదార్థాలను పక్కనపెట్టి,కల్తీ విధానాలను అవలంబించి,శ్రీ శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి వారి పవిత్రతను చెడగొట్టిన ఘోరమైన కుట్ర ఇది.ఈ కల్తీ ద్వారా భక్తుల విశ్వాసాలను తాకట్టు పెట్టిలక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కాజేసిన వైసీపీ నాయకులకు,సిగ్గు, శరం లేకుండా మాట్లాడే నైతిక హక్కు లేదు.సనాతన ధర్మాన్ని అవమానిస్తూ,హిందూ సంప్రదాయాలపై దాడి చేస్తూ,భక్తుల భావోద్వేగాలను కాలరాస్తూవైసీపీ ప్రభుత్వం వ్యవస్థాగతంగా చేసిన ఈ కుట్రలనుజనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది.ఈ సందర్భంగాఎన్డీఏ కుటుంబం తరఫున,ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు,జనసేన అధినేత శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్,భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీసనాతన ధర్మ పరిరక్షణకు గట్టి నిర్ణయాలు తీసుకొని,వైసీపీ ప్రభుత్వానికి ఘాటైన సందేశం ఇవ్వాలని కోరుతున్నాము.తిరుమల లడ్డూ విషయంలో నిజాలను వెలుగులోకి తీసుకురావాలి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి భవిష్యత్తులో ఇలాంటి అపవిత్ర చర్యలు జరగకుండా చట్టపరమైన భద్రత కల్పించాలి.భక్తుల విశ్వాసం, దేవాలయాల పవిత్రత, సనాతన ధర్మంరాజకీయాలకు అతీతమైనవని మరోసారి స్పష్టం చేస్తూఈ విషయంలో ఎవరినీ వదిలిపెట్టబోమని జనసేన పార్టీ హెచ్చరిస్తోంది.

## రేణిగుంటలోపట్టణం లో గృహ దొంగతనం

- క్లూస్ టీం, సీసీ కెమెరాల సహాయంతో దర్యాప్తు వేగవంతం.. అర్బన్ సీఐ జయచంద్ర.



రేణిగుంట మనం ఫిబ్రవరి 3:రేణిగుంట పట్టణం మరియు మండల పరిధిలోని బుగ్గవీధి ప్రాంతంలో గల డోర్ నెంబర్ 12-843 లో నివాసం ఉంటున్న బి. కల్పన (49) ఇంట్లో బంగారు ఆభరణాల దొంగతనం చోటుచేసుకుంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు రేణిగుంట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.బాధితురాలు బి. కల్పన తెలిపిన వివరాల ప్రకారం, 02 తేదీన ఉదయం సుమారు 7.30 గంటలకు ఆమె ఇంటికి తాళం వేసి కూలి పనులకు వెళ్లగా, అదే రోజు రాత్రి సుమారు 8.00 గంటలకు ఇంటికి తిరిగి వచ్చేసరికి ఇంటి తలుపు తాళం తీసి ఉండటంతో పాటు, లోపల ఉన్న బీరువా తెరిచి ఉండటం గమనించారు. బీరువాలో భద్రపరిచిన బంగారు గాజులు రెండు జతలు, బంగారు చైను, బంగారు ఉంగరం కలిపి మొత్తం సుమారు 47 గ్రాముల బంగారు ఆభరణాలు మాయమైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన రేణిగుంట పోలీసులు, కేసును త్వరగా ఛేదించేందుకు క్లూస్ టీం సహాయంతో పాటు పరిసర ప్రాంతాలలో ఉన్న సీసీ కెమెరాల ఫుటేజ్ ను సేకరించి పరిశీలిస్తున్నారు. అలాగే అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై దృష్టి సారించి, సాంకేతిక ఆధారాలు, స్థానిక సమాచారాన్ని సమగ్రంగా విశ్లేషిస్తూ దర్యాప్తును వేగవంతం చేశారు.ఈ ఘటనకు సంబంధించి ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులను గమనించినా, లేదా ఏవైనా సమాచారం తెలిసినా, వెంటనే రేణిగుంట పోలీస్ స్టేషన్ ను సంప్రదించి పోలీసులకు సహకరించాలని ప్రజలను పోలీసులు కోరారు.

## బీసీవై పార్టీ అధ్యక్షుడికి మర్యాదపూర్వకంగా కలిసిన

యాదవ హక్కుల జాతీయ పోరాట సమితి జాతీయ కార్యదర్శి పూల వెంకటాద్రి యాదవ్."...



రేణిగుంట మనం ఫిబ్రవరి 3; బీసీల హక్కుల కోసం ఐక్య పోరాటంబీసీల రిజర్వేషన్లు, సామాజిక న్యాయం మరియు వారి హక్కుల సాధన కోసం బీసీవై పార్టీ అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ తో కలిసి నడుస్తామని పూల వెంకటాద్రి యాదవ్ స్పష్టం చేశారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం సాగుతున్న ఈ పోరాటంలో తమ సమితి పూర్తి మద్దతు ఉంటుందని ఆయన ప్రకటించారు.యాదవ సామాజిక వర్గ ప్రయోజనాల దృష్ట్యా పూల వెంకటాద్రి యాదవ్ యాదవ హక్కుల ప్రతీకగా శరభయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి.తిరుమల తిరుపతి దేవస్థానంలో సన్నిధి గొల్లలకు శాశ్వత సభ్యత్వం కల్పించాలి. బీసీలకు దక్కాల్సిన రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్ల కోసం రాజీలేని పోరాటం చేయాలి."బీసీల ఆత్మగౌరవం కోసం, యాదవుల హక్కుల కోసం మేము చేసే పోరాటంలో బోడే రామచంద్ర యాదవ్ నాయకత్వం ఎంతో కీలకం. రాబోయే రోజుల్లో క్షేత్రస్థాయిలో కలిసి పనిచేస్తాం."

## దేవాదాయ శాఖ సెక్రటరీకి మహాశివరాత్రి బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత.



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 03,మనం న్యూస్: దేవాదాయ శాఖ సెక్రటరీ డా.హరి జవహర్ లాల్ ని ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టే సాయిప్రసాద్,బోర్డు సభ్యులు మరియు కార్యనిర్వాహణాధికారి టి . బాపిరెడ్డి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ఆహ్వానిక పత్రిక అందజేయడమైనది. వారిని శాలువతో సత్కారించి శ్రీకాళహస్తీశ్వర దేవస్థాన ప్రసాదాలను అందజేశారు. సదరు కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టే సాయిప్రసాద్ , బోర్డు సభ్యులు గోపీనాథ్, మురళి, నాగరాజు, రాఘవయ్య, కార్యనిర్వాహణాధికారి టి.బాపిరెడ్డి, డిప్యూటీ ఏన్ఆర్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## గంజాయి తోటపై ఖాకీల వేటు: పొలంలో సాగు.. కొత్తకోటలో విక్రయం.. ఐదుగురు మత్తు బాబులు కటకటాల్లోకి!

- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి .



మదనపల్లి, జనవరి 03, మనం న్యూస్.అన్నమయ్య జిల్లాలో గంజాయి సాగు చేస్తూ, విక్రయిస్తున్న ఒక భారీ ముఠా ఆట కట్టించారు పోలీసులు. మంగళవారం మదనపల్లి డిఎస్పీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి కేసు వివరాలను వెల్లడించారు.అసలేం జరిగిందంటే:పీటీఎం మండలం మల్లెల గ్రామానికి చెందిన వెంకట రమణారెడ్డి అనే వ్యక్తి తన పొలంలో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి సాగు చేస్తున్నాడు. ఆ పంటను డబ్బు ఆశ చూపి సురేంద్ర, అఫ్రీద్, పురుషోత్తం, ఆదిల్ అనే యువకుల ద్వారా మార్కెట్లోకి తరలిస్తున్నాడు. సమాచారం అందుకున్న బి. కొత్తకోట పోలీసులు నిఘా ఉంచి, ముఠా సభ్యులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వారి వద్ద నుండి రూ. 10 లక్షల విలువైన 10 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని ఎన్ డి పీఎస్ చట్టం కింద కఠినమైన సెక్షన్లతో కేసులు నమోదు చేశారు.